సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 29, నవంబర్ 2024 పేజీలు - 8

# చుల్లేరులో టిడిపి సభ్యత్వ నమోదు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీతోనే బహుజన రాజ్య స్థాపన అని తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ కుందారపు కృష్ణ చారి పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు వద్దిగల బిక్షపతి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, తెలుగు దేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుం దని రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీదే భవిష్యత్తు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సమన్వయకర్త భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రేగు బాల నరసయ్య, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహా గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, వంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడపల్లి సత్తయ్య నాయకులు బాలయ్య, బిక్షపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రైతులందరికీ రైతు భరోసా

- తెలంగాణ వ్యాప్తంగా రైతు సభలు
- డిసెంబర్ 7 సీఎం చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం
- జిల్లాలో మిగిలిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

త్వరలో రైతులందరికీ రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా త్వరలో రైతు సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 7న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, నల్గొండలోని మెడికల్ కళాశాలకు సీఎం చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్జీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రిజర్వాయర్ ను ఇప్పటికే నింపడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగు ఆయకట్టు పెరుగుతుందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 18 సంవత్సరాల తన చిరకాల వాంఛ నెరబొరబోతుందని అన్నారు. రైతు రుణ మాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చెల్లిస్తామని స్పష్టం చేశారు. నల్గొండ పట్టణంలో రూ.110 కోట్లతో స్పెషల్ డెవలప్మెంట్ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు పలు అభివృద్ధి పనులు, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, రూ.275 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా పాత టౌన్ హాల్లో కొత్తగా జిల్లా గ్రంథాలయంకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు రూ.100 కోట్లతో లతీఫ్ షాప్ దర్గా, బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డులకు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మిగతా 3లో

# డిసెంబర్ 5లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠితో మంత్రి రివ్యూ మీటింగ్**



**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళను డిసెంబర్ 5లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిసెంబర్ 5 లోగా కొనుగోళ్ళను పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# ఏపీ జూనియర్ సివిల్ జడ్జిగా నూతనగంటి తేజస్విని



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్- మంగా దంపతుల కుమార్తె నూతనగంటి తేజస్విని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో భాగం గా ఆమె మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈశ్వర్ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె, కుమారుడు నూతన గంటి కిరణ్ బీటెక్ పూర్తి చేసి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం విడుదలైన ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో తేజస్విని ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తేజస్విని పదవ తరగతి వరకు కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చదివారు .ఇంటర్ నల్గొండలోని గీతాంజలి కళాశాలలో పూర్తి చేశారు. డిగ్రీ నిజాం కాలేజ్ హైదరాబాదులో పూర్తి చేశారు. ఎల్.ఎల్.బి ఢిల్లీ లా కాలేజీలో ఢిల్లీలో పూర్తి చేశారు .మొదటి ప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కట్టా వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డితో పాటు పలువురు బంధుమిత్రులు, నాయకులు, పెద్దలు తేజస్వినికి అభినందనలు తెలియజేశారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**నల్గొండ జిల్లా బ్యూరో**

జర్నలిస్టుల సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని, ఖచ్చితంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నల్గొండ క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్, నల్గొండ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్ప గుచ్చం అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో మొదటి నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ తరఫున విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల పై ఒక పాలసీని తయారు చేస్తున్నామని, దానికి అనుకూలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పని చేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ వర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు జూలకంటి అశోక్ రెడ్డి, నేతి ఉపేందర్, మాధురి యాదగిరి, పిట్టల రామకృష్ణ, అశోక్ అహ్మద్, కోటగిరి రామకృష్ణ, బజరంగ్ ప్రసాద్, సూరారపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## మాల్ మార్కెట్ యార్డును సందర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా నేడు చింతపల్లి మండల పరిధిలోని మాల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కురకాయల మార్కెట్ షాప్‌లను ప్రారంభించి, షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డులో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి, ఆ స్థలంలో షాపుల నిర్మాణంపై అధికారుల తో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చర్చించారు. వ్యాపారస్తులకు అనువుగా షాపులను నిర్మిస్తామని దానికి త్వరలోనే శంఖుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే బాలునాయక్ తెలియజేశారు. మాల్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో తగు చర్యలు చేపట్టాము అని అన్నారు. మాల్ పట్టణంలో దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ఆధునాతనంగా నిర్మించాలని అన్నారు. నియోజకవర్గంలోని వ్యవసాయ భూములు బంగారు పంటలు పడించేందుకు అనువుగా ఉన్నాయన్నారు. రైతులు లాభసాటి పంటలు పండించి అధిక దిగుబడితోపాటు అధిక లాభాలు ఆర్జించాలి అన్నారు. అదే విధంగా మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం, అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్లు జగన్ రెడ్డి, శ్రీనివాస్, మాజి ఎంపీపీ. కొండూరు. భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ లు జంగిడి .నర్సింహా యాదవ్, హరినాయక్, మాస భాస్కర్,, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి. శ్రీనివాస్ యాదవ్, దేవాలయ కమిటీ ఛైర్మన్‌లు ఉరే లక్ష్మణ్, గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల .యాదగిరి, రవీందర్ గౌడ్, ఆంధ్ర రాజేష్, జంగటి శ్రీను, గోపిడి కృష్ణ రెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మదారు, రవీందర్ గౌడ్, జితేందర్ రెడ్డి, ఉప్పు శ్రీశైలం, డైరెక్టర్లు ముషఫార్, హన్మా నాయక్, గొడకొండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు ఖలీల్, జంగయ్య గౌడ్, వెంకటేష్, దాసరి రాజు యాదవ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ.నాయకులు, మార్కెట్ సెక్రటరీ శ్రీపాద.మోహన్, విద్యుత్ ఏడి. సాగర్ రెడ్డి, ఏ.ఈ..మురళీ పాల్గొన్నారు.

# వలిగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రాపోలు సుదర్శన్

వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న రాపోలు సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన



సమావేశంలో వలిగొండ ప్రెస్‌క్లబ్ సభ్యులు రాపోలు సుదర్శన్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జర్నలిస్టులంతా నిబద్ధత పాటించాలని అవినీతి వార్తలను రాసే ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పత్రికా రంగాన్ని కాపాడుకోవాలంటే నికార్సైన అయిన వార్తలు తప్పనిసరి అని అన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న వలిగొండ ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు.

# అంగరంగ వైభవంగా సుంకిశాల శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం

## కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి సాధన దంపతులు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేద పండితులచే మంగళ వాయిద్యాలు మధ్య స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణి తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి ఆలయ చైర్మన్ పైళ్ల ఉపేందర్ రెడ్డి ఆలయ ఇన్చార్జి అనిల్ రెడ్డి కమిటీ సభ్యులు పైళ్ల సంధ్యారాణి, బుచ్చిరెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ ఈతాప రాములు మాజీ సర్పంచ్ నరసింహ పోలేపల్లి వీరస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను త్వరితగతిన పూర్తి చేసి చిరు వ్యాపారులను ఆదుకోవాలి

## – దూడల భిక్షం గౌడ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను త్వరితగతన పూర్తి చేసి చిరు వ్యాపారులను ఆదుకోవాలని మునుగోడు అసెంబ్లీ దూడల భిక్షం తెలిపారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్, మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం చిరు వ్యాపారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది అవుతున్న ఎలాంటి నిధులు తేలేకపోతున్న స్థానిక అధికారులు నాయకులు అలసత్వం చూపుతున్నారని అన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న సందర్భంలో రోడ్డుకు ఇరువైపున ఉన్న 200 నుండి 300 చిరు వ్యాపారుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని వాపోయారు. కావున ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేసి చిరు వ్యాపారులను వీధిన పడకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, జిల్లా నాయకులుదాసోజు బిక్షమాచారి,కట్ట కృష్ణ, ఉడుగు యాదయ్య, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం యువ మోర్చా నాయకులు పబ్బు వంశీ, ఇస్కాకుల నాగరాజ్ కానుగు శేఖర్ వారితోపాటుచిరు వ్యాపారులు బోదుల యాదగిరి నూనె నర్సమ్మ శ్యామల రాజేశ్వరి మాస సుధాకర్ పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా గురువారం అన్నప్రసాద వితరణ దాతలు ఓరుగంటి భాస్కర్– లావణ్య దంపతులచే అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుర్వి నరసింహ గౌడ్, ఎరుకల శ్రీకాంత్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, ఉప్పు అంజనేయులు, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ తదితర సన్నిధాన స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండాను ఆదరించండి

## పాలడుగు ప్రభావతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎర్ర జెండాను ఆదరించి, ప్రజా పోరాటాలను బలపరిచి సిపిఎం నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. గుర్రంపోడు మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా 21 వ మహాసభల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి పాల్గొని మాట్లాడుతూ నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం డిసెంబర్ 2'3'4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఏళ్లు గడిచిన ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదని అన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బిల్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించే సొరంగ మార్గాన్ని పూర్తి చేయడంలో పాలకులు విఫలం చెందారని వెంటనే పూర్తి చేసి ప్రతి ఎకరానికి నిరం అందించాలని డిమాండ్ చేశారు .పాలకులు మాటలు తప్ప చేతలు లేవని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, తగిన నిధులు కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని మరియు బీసీ కులగనన ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమాలు రూపొందిస్తున్నామని ఈ ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రభావతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్ మండల కమిటీ సభ్యులు హుస్సేన్ సర్వయ్య చంద్రయ్య ఆంజనేయులు లాలయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి చిరస్మరణీయం

### - సుంకరి జంగయ్య గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కానీ ఇంకా తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి చిరస్మరణీయంగా కనబడుతుందని తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిడిపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి, కార్యకర్తల నుంచి విశేష స్పందన లభిస్తుందని కొనియాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసినటువంటి అభివృద్ధి పనులు వాటిని చంద్రబాబు నాయుడు ముందుకు కొనసాగించారని తెలిపారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన కానీ తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధి చిరస్మరణీయంగా కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, సాయికిరణ్, బబ్లు సీనియర్ నాయకులు నల్ల మల్లయ్య తూర్పునూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రైతులందరికీ రైతు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

ఎస్టిమేట్ వేయడం జరిగిందని వెల్లడించారు. వీలైతే వీటిని సీఎంతో శంకుస్థాపన చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు, ఎంపీ,ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం సీఎం పర్యటనకు సంబంధించి ఖచ్చితమైన తేదీని ప్రకటించి చెబుతానని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మూసితో ఎక్కువ నష్టపోయేది, అనారోగ్యం పాలయ్యేది నల్లగొండ జిల్లా ప్రజలేనని అన్నారు. మూసి ప్రక్షాళనతో న్యాయం జరుగుతుందన్నారు. ఎస్ఎల్‌బి సి సొరంగ మార్గానికి సంబంధించి రెండు మిషన్లు త్వరలో జిల్లాకు చేరుకుంటాయని, 20 నెలల్లోనే సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని అన్నారు. దీంతో ఎమ్మార్పీతో పని లేకుండా నీళు వస్తాయని తెలిపారు. ఏరూ.500 కు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. దేశంలో ఎక్కడలేని విధంగా రూ 500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల కరెంటును కూడా ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.300 కోట్లను భరిస్తూ మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు బిజెపి అధికారాల్లో ఉన్న రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పులపాలు చేయగా వాటిని భరిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నదన్నారు.ఏ రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు రూ .30 వేల కోట్లతో చేపట్టబోయే రీజినల్ రింగ్ రోడ్డు శంకుస్థాపనకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రి గడ్కరీ ని కలిసి ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, నిధుల కోసం కేంద్ర మంత్రులను కలవడం జరుగుతుందని వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ రోడ్డును కేంద్రమంత్రి గట్కరితో చర్చించి ఫైనల్ చేయడం జరుగుతుందన్నారు. నల్గొండ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగిందని ,అవి కూడా త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశ నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బుగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

### కట్టా నాగయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గ్రంథాలయ పాఠకులకు ఉచితంగా పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించే గ్రూప్ బి2 అభ్యర్థులకు ఉపయోపడే వెయ్యి పుస్తకాలను మేఖ ఉమరెడ్డి అందజేసారు. సుంకిరెడ్డి నారాయణరెడ్డి రాసిన తెలంగాణ ప్రాచీన చరిత్ర, మేక ఉమారెడ్డి రాసిన తెలంగాణ ఉద్యమం పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి బి బాలమ్మ చేతమీదుగా పాఠకులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది నరసింహారెడ్డి, కట్టా నాగయ్య, రాజేష్, శ్రీనివాస్, నీల కంఠం అశోక్, రాజిరెడ్డి, ఉదయ్, లింగానాయిక్ తదితులున్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : నేడు సూర్యాపేటలో జరిగే దీక్ష దినేష్‌ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్ర మానికి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

# కృత్రిమ గర్భధారణ క్యాంపు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి గేదెలకు కృత్రిమ గర్భధారణ దూడలకు నట్టలమందు క్యాంపు నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈవో డాక్టర్ రాజశేఖర్ హాజరు కాగా మండల్ డాక్టర్ డాక్టర్ రవికుమార్ డాక్టర్ సురేష్, డాక్టర్ నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ లింగయ్య, గోపాలమిత్రాలు, మైత్రిలు, పాల్గొనడం జరిగింది. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కృత్రిమ గర్భధారణ క్యాంపుకు అధిక సంఖ్యలో, గేదలు 80 గర్భధారణ పరీక్షలు. 120 గోడలకు నట్టల మందు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు చేసి మందులు ఇంజక్షన్లు చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని కితవారిగూడెం గ్రామంలో షేక్ ముజ్మీర్ మొగిలి సాబ్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో, ఆర్థికంగా కృంగిపోయిన పేద కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ పండు వరంగా మారిందని, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా అన్నారు. మండల నాయకులు షేక్ మీరా ఆధ్వర్యంలో ముజ్మీర్‌కి.60 వేల రూపాయల చెక్కుని మంత్రి క్యాంప్ ఆఫీసులో అందజేసినారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, చాంద్మియాకు షేక్ ముజ్మీర్ వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు పాలమూరులో వ్యవసాయ ప్రదర్శన సదస్సు

### - 15 రాష్ట్రాల నుండి 150 స్టాల్స్ ఏర్పాటు

### - కొండమల్లేపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున రైతులు హాజరుకావాలి

### - మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : వ్యవసాయానికి సంబందించి తెలంగాణ ప్రభుత్వం పాలమూరు జిల్లాలో 15 రాష్ట్రాల నుండి 150 స్టాల్స్ ఏర్పాటు చేసి నిర్వహించే వ్యవసాయ ప్రదర్శనలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని రైతులు అందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని కొండమల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులు వ్యవసాయ విధానంలో చేసే నూతన పద్ధతులు, తీసుకునే చర్యల గురించి రైతులకు తెలియచేసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందని అందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో వివిధ వంగడాలు, నూతన పద్ధతులను పరిచయం చేయడం జరిగుతుందని, అది ప్రతీ ఒక్క రైతుకు ఉపయోగపడుతుందని, రైతులను చైతన్యం చేసి రైతే రాజు అని నిరూపించడానికి ప్రతీ రైతు ఈ సదస్సుకు హాజరవ్వాలని కోరారు.

# చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో గురువారం ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠ శాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లిపింగ్ ప్రోగ్రాంలో భాగంగా నవంబర్ నెలలో సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎస్సై రవీందర్ నాయక్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. అనంతరం పట్టణ వీధులలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు నాగేందర్, చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర్.ఐ సుజిత, కోఆర్డినేటర్ నాగేందర్, నాగేశ్వరరావు, నేరేడుచర్ల బ్రాంచ్ ప్రిన్సిపాల్ దేవర శెట్టి సత్యనారాయణ, డీన్ విజయకృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# నూతన గృహప్రవేశ ఉత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నీరు వీరేశం, యువ నాయకులు పన్నీరు భరత్ గృహప్రవేశ ఉత్సవానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను పన్నీరు వీరేశం, భరత్ కుటుంబ సభ్యులు ఆహ్వానించి ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన పన్నీరు వీరేశం భరత్ కుటుంబ సభ్యులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పన్నీర్ వీరేశం, భరత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పన్నీరు వీరేశం భరత్ కుటుంబ సభ్యులు గౌరాయిపల్లి గ్రామస్తులకు ప్రత్యేకంగా విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భీమ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

## మూసి ప్రక్షాళనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సంగెం గ్రామంలోని మూసి బ్రిడ్జి వద్ద కొలువైన శ్రీ భీమ లింగేశ్వర స్వామిని గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూసి ప్రక్షాళనలో భాగంగానే భీమా లింగేశ్వర స్వామి ని దర్శించుకున్నామని అంతేకాకుండా మూసి ప్రక్షాళన పునర్జీవం త్వరగా పూర్తి కావాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. మూసి ప్రక్షాళన మూసి పునర్జీవం ధ్యేయంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మన ప్రాంతాన్ని సందర్శించి ఆరు కిలోమీటర్ల పాదయాత్ర చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు అంతేకాకుండా భీమలింగేశ్వర స్వామి ఆశీస్సులతో త్వరలోనే మూసి ప్రక్షాళన ప్రారంభిస్తామని స్వామివారి కృప ఉండి ఇక్కడి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళు న్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ నాయకులు గరిసె రవి బత్తిని సహదేవ్ బద్దం సంజీవరెడ్డి బాతరాజు బాల నరసింహ గుర్రం లక్ష్మారెడ్డి తుమ్మల యుగంధర్ రెడ్డి కాసుల వెంకన్న బోళ్ల శ్రీనివాస్ చిట్టెడీ జనార్దన్ రెడ్డి గూడూరు శివశాంత్ రెడ్డి మాదా శంకర్ గౌడ్ వలిగొండ తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహ ఆవిష్కరణలో సబ్బండ వర్గాల ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మాజీ సర్పంచ్ పార సీతయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అణగారిన కులాల ప్రముఖులతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేయడంతో పాటు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పూలే అని అటువంటి గొప్ప నాయకుడి విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినప్పటికీ అన్ని వర్గాల ప్రజలు ఆ మహా నాయకుడికి నివాళులు అర్పించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ తేదీ కార్యక్రమం విజయవంతం కావడంలో నాయకుల సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బంగారు నాగమణి, ఈదుల కృష్ణయ్య, చింతాబాబు, ఏపూరి రాజు, చింతలపాటి శ్రీనివాస రావు, భాష బోయిన భాస్కర్, షమీ, బాగ్దాద్, డాక్టర్ బ్రహ్మం, మదీనా మీర, గంధం పాండు, సంగిశెట్టి గోపాల్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థల పరిశీలన

## పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు



వలిగొండ, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు భూసేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామ పరిధిలో ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రభుత్వభూమిని గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్,హనుమంతరావు చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తో కలిసి సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనువుగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తూ ఇట్టి స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు ఉండకూడదని,సర్వే నెంబర్ల వారీగా నివేదిక త్వరితగతిన అందజేయాలన్నారు. అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ నాయకులు గరిసె రవి బత్తిని సహదేవ్ బోళ్ల శ్రీనివాస్, బాతరాజు, నరసింహ బద్ధం సంజీవరెడ్డి తుమ్మల యుగేందర్ రెడ్డి, కాసుల వెంకన్న, గుర్రం లక్ష్మారెడ్డి, గూడూరు శివశాంతి రెడ్డి, చిట్టేడీ జనార్దన్ రెడ్డి మాదా శంకర్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటఫ్ః1

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్

## మాగనూరు స్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్ దురదృష్టకరం

## బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్



బీబీనగర్,మేజర్,న్యూస్ సూర్యః పేద విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడటం సరైందికాదని బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మాగనూరు స్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్ దురదృష్టకరమని ఇప్పటికే రాష్ట్రంలో 48 మంది విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకోవడం అత్యంత దురదృష్టకరమని ఆవేధన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విద్యార్థిల మరణాలు,ఆత్మ హత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు.కేసీఆర్ హయంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ గురుకులాలు కాంగ్రెస్ ఏడాది పాలనలోనే అస్త వ్యస్థంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీరు వలన విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాల సంక్షేమ హాస్టల్‌పై నమ్మకం పోతుందని అన్నారు.పసిప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు.గత పదకొండు నెలల్లో 48 మంది తల్లులకు గర్భశోకం మిగిల్చిన అసమర్థ ప్రభుత్వం ఇంకెంత మందిని పెట్టబెట్టుకుంటారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలలో కనీస వసతులు కల్పించడం లేదని అన్నారు.మూసీలో కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టరాని అన్నారు.తక్షణమే విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేని పక్షంలో బీఆర్ఎస్వీ పోరాటంకు సిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా,జక్కి నర్సింహ,బాధిని రాము గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ షాపు యజమాని అల్లాని సతీష్ సౌజన్యంతో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 25 మంది పేద విద్యార్థులకు రూ.15వేల రూపాయల విలువైన దుస్తులను క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పేద విద్యార్థులకు దుస్తులు అందించడం సంతోషమన్నారు.సుప్రియ డ్రెస్సెస్ మిర్యాలగూడ వారు ప్రతి సంవత్సరం పేద పిల్లలకు దుస్తులను అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, రావిరాల శౌరి, పాఠశాల ఉపాధ్యాయులు నెమ్మాది వెంకటేశ్వర్లు,ఎం.బాలు, ఎడవెల్లి జానయ్య, కురివెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణం రంగా దియేటర్ సెంటర్‌లో కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే వర్ధంతినీ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవీటి రామారావు తుఫాను పలువురు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యెడవెల్లి బాల్ రెడ్డి, కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శిపాలూరి సత్యనారాయణ, కట్టేబోయిన శ్రీనివాస్, పెండం వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ నాయకులు, సీతన్న మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ



జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని నల్గొండ పట్టణ మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అలనాడు కీ. శే. నందమూరి తారక రామారావు గారు పార్టీ ఆవిర్భావ దినోత్సవం 1983 మహాత్మ జ్యోతిరావు పూలే, బి.ఆర్.అంబెడ్కర్ ఆశ యాలను ఆధారంగా చేసుకొని తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బీసీ, దళితులు, గిరిజనులు ఎక్కువగా అభివృద్ధి చెందింది తెలుగుదేశం పార్టీ వల్లనే. అదే వరవడిని ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కూడా పూలే, అంబెడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం ఉన్న బడుగు, బలహీన వర్గాలం దరికి తెలుగుదేశం పార్టీనే అగ్ర తాంబూలం ఇస్తుందన్నారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వెంట బడుగు, బలహీన వర్గాలు పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి గోగుల నాగరాజు, నాయకులూ భూతం వెంకటయ్య, భూతం మంజుల, కట్ల భాస్కర్, కట్ల నందిని పాల్గొన్నారు.




***నల్గొండ టౌన్ :*** సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ భారతదేశం జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ నల్లగొండ సెంటర్లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త బీసీల సంక్షేమానికి ఎంత కృషి చేశారని ఆయన సతీమణి సావిత్రి పూలే విద్యావంతురాలుగాచేసి మహిళలు కూడా విద్యా వంతులు కావాలని గుర్తు చేశారు తెలంగాణ ప్రభుత్వం జరిపిస్తున్న బీసీల కులగణన, డేటా ఎంట్రీ పారదర్శ కంగా జరగాలని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలెని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మేకల శ్రీహరి, క్రాంతి యాదవ్, తాళ్ల నిరంజన్, ఎస్.కె హుస్సేన్ వేదాన్షు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని గురువారం ఘనంగా



నిర్వహించరు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, దండ రేణుక అశోక్ రెడ్డి,అల్లి సైదులు, దండెంపల్లి రామనరసయ్య,మాజీ యంపిటీసి నోముల జనార్దన్ యాదవ్, పెరుమాండ్ల నరేష్, బోడ విజయ్, నోముల రవి యాదవ్, నిమ్మల క్రిష్ణ, గరిగంటి శంకర్, వంగూరి వెంకన్న, కడారి అంజయ్య,పడాల రమేష్,ఉబ్బని వెంకన్న, రామచంద్రారెడ్డి, లోడె సత్తయ్య, కర్నాటి క్రిష్ణ,గోల్ల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

***నేరేడుచర్ల :*** అణగారి వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని బీసీ హక్కుల



సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్ అన్నారు. గురువారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే సామాజిక విప్లవ జ్వాల, తత్వవేత్త, ఉద్యమ కారుడని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఆయన సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారని అన్నారు.మహిళల హక్కులు, విద్యాభివృద్ధికి పూలే కృషి చేశారని తెలిపారు. పూలే ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, యల్లబోయిన సింహాద్రి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్, పరికె భరత్ బుద్ధా సంతోష్, బొల్లం అశోక్, వినయ్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***మునగాల :*** మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గురువారం



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ అఖండ భారత దేశంలో 19వ శతాబ్దంలో కుల వ్యవస్థ, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, దేవదాసివిధానం, స్త్రీల దుర్భరమైన జీవితాల పట్ల చలించిపోయిన మహాత్మ జ్యోతిరావు పూలే ఎంతగానో పోరాటం చేసిన తొలి సాంఘిక సంస్కర్త అని అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి విద్య ద్వారానే సాధ్యమవుతుందని ప్రత్యేక పాఠశాలలను స్థాపించి ఆనాటి అణగారిన వర్గాలలో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడు అని అన్నారు. అనంతరం మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల వ్యవస్థను నీరు గార్చే విధంగా వ్యాఖ్యలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాల వ్యవస్థను నీరుగార్చే విధంగా మంత్రి సీతక్క వ్యాఖ్య లు ఉన్నాయని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, గురుకులాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ జరిగి అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతూ చనిపోతున్న విషయంలో రాష్ట్ర మంత్రి సీతక్క రాజకీయ కుట్రతో ఫుడ్ పాయిజన్ చేయిస్తున్నారనడం ప్రభుత్వ విద్యా వ్యవస్థను నీరు గార్చే విధంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, తో పాటు ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఏదో ఒక వైపు ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతుంటే సంబంధిత శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి విచారణ చేయాలని, లేదంటే ప్రభుత్వమే విద్యార్థుల మరణాలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సంవత్సర కాలంగా ఫుడ్ పాయిజన్ అవుతుంటే పర్యవేక్షణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిని ఇంతవరకు ఎందుకు నియమించలేదో చెప్పాలన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసమే తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కోరారు.

***మోత్కూర్ :*** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాల వ్యవస్థను నీరుగార్చే విధంగా మంత్రి సీతక్క వ్యాఖ్యలు ఉన్నాయని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, గురుకులాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ జరిగి అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతూ చనిపోతున్న విషయంలో రాష్ట్ర మంత్రి సీతక్క రాజకీయ కుట్రతో ఫుడ్ పాయిజన్ చేయిస్తున్నారనడం ప్రభుత్వ విద్యా వ్యవస్థను నీరు గార్చే విధంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, తో పాటు ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఏదో ఒక వైపు ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతుంటే సంబంధిత శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి విచారణ చేయాలని, లేదంటే ప్రభుత్వమే విద్యార్థుల మరణాలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సంవత్సర కాలంగా ఫుడ్ పాయిజన్ అవుతుంటే పర్యవేక్షణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిని ఇంతవరకు ఎందుకు నియమించలేదో చెప్పాలన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసమే తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కోరారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ మండల పరిధిలోని తెలుగుపల్లి గ్రామానికి చెందిన జిల్లెల ధనమ్మ – పెద్దులు యాదవ్ కుమారుడు కృష్ణ తేజ్ మొదటి జన్మదిన వేడుకల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని, చిన్నారుడిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజి ఎంపీటీసీ వెంకటయ్య,మాజి సర్పంచ్ యాదయ్య,వలమల్ల ఆంజనేయులు,జల్లెల లింగమయ్య,తెలుగుపల్లి వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సూర్య



# కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - బాలన్నా





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల పాఠశాలను అకస్మితకంగా తనిఖీ చేసిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. విద్యార్థులకు మధ్యాహ్నం భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి విందులో పాల్గొనడం జరిగింది. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్నిస్తుందని తెలిపారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్, మాజీ జడ్పీటీసీలు జంగిటి నర్సింహా యాదవ్, హరి నాయక్, మాస భాస్కర్, గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం. వెంకట్ నర్సింహా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్, ఆంధ్ర రాజేష్, మాజి ఎంపీటీసీ సదానందం, రవి, ఓరుగంటి యాదయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి కమిషన్ సభ్యులు జయప్రకాష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలానికి చెందిన పలువురు బీసీ నాయకులు గురువారం హైద్రాబాద్ లోనీ  బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసి ల రిజర్వేషన్ల పై వారితో చర్చించినారు. సమగ్ర కుల,ఆర్థిక ఆర్థిక, సామాజిక, రాజకీయ గణన విజయవంతంగా పూర్తి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.బిసి హాస్టల్ లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు వసతులు కల్పించాలని కోరారు.నామినేటెడ్ పోస్టుల్లో బిసి లకు సముచిత స్థానం కల్పించాలని కోరడం జరిగింది.బీసీ కమిషన్ సభ్యులను కలిసిన వారిలో మునుగోడు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫిక్,బీసీ యువజన  సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జున్, దోటి శ్రీను లు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

## మండల పరిధిలోని తాడ్వాయి సొసైటీ ఆధ్వర్యంలో

## ఫోటో రైటప్: నివాళులర్పిస్తున్న ఎంపీడీవో



మొద్దులచెరువు స్టేజి సమీపాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, విజయరాఘవాపురం  గ్రామంలో ఏర్పాటు చేసిన వికేపి సెంటర్లను గురువారం ఆర్డీవో సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాలలో డబ్బులను జమ చేస్తుందని, సన్నధాన్యానికి కూడా 500 రూపాయలు బోనస్ జమవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, వెంట వెంటనే మిల్లులకు పంపాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సన్నధాన్యం బస్తాలపై తప్పనిసరిగా ఎస్ అనే మార్కు, ట్యాగు వేసి రెడ్ కలర్ దారంతో బస్తాలను కుట్టాలని సూచించారు. ఆయన వెంట తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ ఐ రామారావు తదితరులు ఉన్నారు.

# దీక్షా దివాస్.. పూరష్కరించుకొని నోటు బుక్కుల పంపిణి

## తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన.. దీక్షదివాస్.. రోజును పురస్కరించుకొని %ఓజూస్త్రం% బండరామారం లో విద్యార్థులకు తాటికొండ సీతయ్య నోటు బుక్కులు పంపిణి చేశారు.. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయానికి %ఎఎెతీ% గారి నాయకత్వం లో సబ్బండవర్గాల ప్రజలు తిరుగుబాటు చేశారని.. కుల మతాలకు.. పార్టీ లకు అతీతంగా సాగిన ఈ పోరాటంలో %ఎఎెతీ% గారు చేసిన.. ఆమరణ నిరాహారదీక్ష.. దీక్షదివాస్.. ఒక చారిత్రకఘట్టం అని అలాంటి మహనీయున్ని. అతడు చేసిన పోరాటాన్ని యువతరానికి తెలియ చేయాల్సిన భాద్యత మనందరి మీదవుందని అన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.. 75సంహోత్సరాల రాజ్యాంగం విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని.. వాటిని గౌరవించాలని విద్యార్థులకు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో %ఓజూస్త్రం% ఇంచార్జీ హెడమాస్టర్ ఫలస వెంకన్న.మాజీ ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య ఉపాధ్యాయ బృందం హకిమ్. కోటయ్య. గీత, గ్రామ పెద్దలు.వెంకన్న. లింగయ్య పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను నాగార్జునసాగర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నార్ల రామదాసు



ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం పైలాన్ కాలనీ జెన్కో సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి అధ్యక్షులు రాందాసు,కౌన్సిలర్ రమేష్ జి, బిసి సంఘం నాయకులు పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాందాస్ మాట్లాడుతూ మహాత్మ పూలే పోరాటస్ఫూర్తి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాల  అభివృద్ధి కోసము ఆహోర్నిశలు ఖుషిచేసిన గొప్ప వ్యక్తి అన్ని కొనియాడారు. ఆయన బాటలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల వీరయ్య,గుజ్జుల కొండలు,గాజుల రాము,గుజ్జుల శ్రీను,సల్లోజి శేఖర్ చారి, నందికొండ సత్యం,గుజ్జుల తిమ్ములు, నల్లబోతుల తిమ్ములు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు చోటు కల్పించాలి

## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు





తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక గిరిజనులు ఉన్న నియోజకవర్గం దేవరకొండ రెండుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే బాలునాయక్ కు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు మంత్రి పదవి వస్తే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకు పోతుందని తెలిపారు.ఈ నియోజకవర్గ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కు మంత్రి పదవి ఇస్తే ఈ నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రికి,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని,గత ప్రభుత్వం ఈ నియోజకవర్గానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్ పది సంవత్సరాలు ఏ పని జరగలేదు. ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్ర మంత్రులు, ను ఎస్ ఎల్ బి సి కి తీసుకువచ్చి సమీక్ష సమావేశం నిర్వహించి రాష్ట్రం మంత్రివర్గం చేత రెండు సంవత్సరాలలో ఎస్ ఎల్ బి సి డిండి ఎత్తిపోతల సింగరాజుపల్లి గొట్టిముక్కల పూర్తిచేసే బాధ్యత ప్రజా ప్రభుత్వాన్ని అని మంత్రుల చేత చెప్పించిన ఘనత ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో నక్కలగండిని సందర్శించి పూర్తి చేసే బాధ్యత మన ప్రభుత్వానిదని మంత్రులు  నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ నియోజకవర్గ ప్రజలు, మంత్రులు ఇచ్చిన హామీకీ హర్షం వ్యక్తం చేసారు.ఈ ప్రాజెక్ట్ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన గత ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతో ఎలాంటి పనులు జరగలేదు,ఈ ప్రాజెక్ట్ పూర్తి కావాలన్న,ఈ ప్రాంత అభివృద్ధి జరగాలన్న,ప్రతి ఎకరాకు నీరు రావాలన్న ఎమ్మెల్యే బాలునాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ప్రభుత్వాని కోరారు.

# ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాంస్కృతిక సారధి నల్లగొండ జిల్లా కళాబృందం ప్రజాపాలన విజయోత్సవ సంబరాల యాత్రను విజయవంతంగా ముందుకు తీసుకు పోతుంది.  ఈరోజు గుర్రంపోడ్ మండలం లోని కొప్పోల్, పాల్వాయి మరియు గుర్రంపోడ్ మండల పరిధిలో గల చౌరస్తాలో రేవంత్ రెడ్డి ఒక సంవత్సర ప్రజా పాలనలో సాధించిన అభివృద్ధి పొందినవిజయాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివిధ ప్రభుత్వపరమైన నిర్ణయాలు తదితర అంశాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది. ఈ ప్రదర్శనలను ప్రజలు ఎంతగానో ఆస్వాదించారు. కళాకారుల కళా ప్రదర్శనను మండల ఎంపీడీవో సంబంధిత గ్రామపంచాయతీల కార్యదర్శులు అభినందించారు. ఏ అంశమైన ప్రజల్లోకి బలంగా వెళ్లాలంటే కళా అనేది ముఖ్యమని పాట బలమైన ఆయుధమనిఅధికారులు కొనియాడారు.

# ఘనంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిపోయిన పరిసరాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఘనంగా శ్రీ హరి గారి పుత్ర అయ్యప్ప స్వామి మహా పూజ మాల్‌లో కన్నుల పండుగగా జరిగింది. గురు స్వామి బాధపెల్లి. పులి రాజ్ గౌడ్ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం అయ్యప్పకు పంచామృతలకు అభిషేకం చేశారు. తరువాత 18 మెట్లకు పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో బ్రహ్మ శ్రీ కుట్టన్ చందర్ నాయర్ గురుస్వామి, మల్లోజు జగదీశ్వర చారి, మట్ట యాదయ్య గురుస్వామి, పూజారి. ప్రవీణ్ శర్మ, మట్ట జంగయ్య గురుస్వామి, గద స్వామి బాధపెల్లి వేహాన్ శ్రీ గౌడ్, ఇడుకుల్ల భరత్ గురుస్వామి, పోలేపల్లి రాంనగర్ గురుస్వాములు, వందలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు పంచామృతంతో పాటు, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అదేవిధంగా నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుల్ రాజ్ గౌడ్, స్వప్న బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ అంటే అర్థమేమిటో

# కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి

## బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ ఘాటు




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గాల్లో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలను అటహాసంగా నిర్వహిస్తున్నారు దానికి సరైన సమాధానం ప్రజలకు చెప్పాలని నెలాఖరు వచ్చినా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇచ్చే పెన్షన్ కు దిక్కు ముక్కు లేకుండా పోయిందని బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ ఘాటుగా విమర్శించారు. గురువారం ఆయన దిర్శించర్ల లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులను,వికలాంగులను, వితంతువులను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ని రెట్టింపు చేసి నెలకు 4000 ఇస్తామని వికలాంగులకు 6000 చేస్తామని ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించి ఎన్నికల్లో లబ్ధి పొందగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆసరా పెన్షన్ దారులను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, మంత్రులు తప్పించుకు తిరుగుతున్నారని 28వ తారీకు వచ్చినా నేటికీ పెన్షన్ ఇవ్వకపోవడం ఏమిటని ముఖ్యమంత్రితో పాటు మంత్రులు మరియు శాసనసభ్యులు శాసన మండలి సభ్యులందరూ ఒకటవ తేదీనే లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారని కానీ పేదవారికి ఇచ్చే 2000 రూపాయలు ప్రభుత్వ దగ్గర లేవా అని ఆయన ప్రశ్నించారు. ప్రతినెలా ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారులకు పెన్షన్ అందించాలని ఎన్నికల్లో వాగ్దానం చేసిన మాదిరిగా పెన్షన్లు రెట్టింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బి.అర్.యస్.కెవి మండల అధ్యక్షులు కనకరాజుల రాంబాబు సీనియర్ నాయకులు జీలకర్ర రామస్వామి, మహిళా నాయకురాలు కాసాని అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : వ్యక్తి ఎదిగినప్పుడు సమాజం ఎదుగుతుందని సమాజం ఎదుగుదలతో దేశ అభివృద్ధి జరుగుతుందని అలాంటి అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల పోరాటం రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. చట్టపరమైన మార్పులతో పాటు అభివృద్ధి చట్టాల మార్పు పై అవగాహన ఎంతో అవసరం అన్నారు. చట్టాలపై న్యాయవాదులకు పూర్తి అవగాహన ఉన్నప్పుడే కేసుకు సత్వర పరిష్కారం లభించి కక్షిదారులకు సరైన న్యాయం చేయగలుగుతారన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఒకరి ద్వారా ఒకరు చర్చ జరుపుకున్నప్పుడే ఏ విషయమైనా అవగతం అవుతుందని అన్నారు. కేసును స్వీకరించడమే కాకుండా ప్రతి కార్యక్రమంలో మహిళ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. పేద ప్రజల రక్షణ కోసం ఐ ఏ ఎల్ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐఏఎల్ కృషి చేస్తుందన్నారు. వృత్తిలో ఎదురవుతున్న సవాలు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు నూతన చట్టాలపై అవగాహనకు నవంబర్ 30న వరంగల్ జరుగు రాష్ట్ర మహాసభల్లో చర్చించి తీర్మానాలను రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి డప్పు మల్లయ్య, కేవిఎల్ గుడిపూడి వెంకటేశ్వర్ రావు, బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి, సత్యనారాయణ పిల్లే, బిక్షమయ్య గౌడ్, కొంపెల్లి లింగయ్య, కాకి రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణ మహిళా న్యాయవాదులు పెండం వాణి, కూచిపూడి శశిరేఖ, బి.సుజాత, కాసం సరిత, కే ప్రియదర్శిని, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్స్‌లో ప్రతి రోజు ఆహారాన్ని పరిశీలన చేయాలి

## మెనూ ప్రకారం ఆహారం అందించాలి

## సంక్షేమ భవనాల మైనర్ రిపేర్స్ వెంటనే పూర్తి చేయాలి

## కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తేజాస్ నందలాల్ పవార్ అన్నారు. ఈ రోజు ఐడిఓసి సమావేశ మందిరం నందు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రీ పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ వసతి గృహాల సంక్షేమ అధికారులు స్థానికంగా ఉంటూ ప్రతి రోజు హాస్టల్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని ,




విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, త్రాగునీరు ఫిల్టర్ చేసి అందించాలని, మిషన్ భగీరథ నీరు వచ్చే హాస్టల్స్ నందు లీకేజీ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాలలో ఉన్న హాస్టల్స్ నందు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే రిపైర్స్ చేయించాలని, అలాగే ప్రైవేటు భవనాల్లో రిపేర్స్ ఉంటే యజమానితో చెప్పి చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు భోజనాలు, టిఫిన్స్ తయారు చేయు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట తయారు చేసే మహిళలు చేతులను, వంట పాత్రలను శుభ్రంగా డిటర్జెంట్ తో కడగాలని, బియ్యం లో పురుగులు లేకుండా చూసుకోవాలని వంటలలో వాడు సరుకులు గడువు తేదిని పరిశీలించి వాడాలని, వంటలకు ఉపయోగించు నీరు బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలని, ఆహారాన్ని తయారు చేశాక ఫుడ్ కమిటీ వారు క్వాలిటీ, మెనూ ప్రకారం ఉన్నదా లేదా అని రుచి చూసి చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్ గదుల కిటికీల తలుపులు మంచిగా ఉండాలని వాటికి మెస్ జాలీలు అమర్చుకోవాలని, ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చందుపట్ల వార్డెన్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నందు ర్యాగింగ్ సమస్య లేకుండా చూసుకోవాలని, ప్రతి హాస్టల్ నందు ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నందు మైనర్ రిపేర్లు నిమిత్తము ఒక లక్ష రూపాయలు కేటాయించు చున్నానని, వెంటనే రిపేర్లు చేయించుకోవాలని హాస్టల్ వార్డెన్ లను ఆదేశించారు. మిగతా హాస్టల్స్ అనగా ఎస్సీ ఎస్టీ సొంత భవనాలకు బడ్జెట్ కేటాయింపులు జరిగిన వాటికి రిపేర్లు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు,ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య జిల్లాలోని ప్రీ, పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

## – మునుగోడులో మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాద్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు నాయకులు ఆవిష్కరించినారు. ఒకటవ తారీఖున జరిగే మాలల సింహ గర్జనకు ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్కరు చొప్పున వచ్చి సభను విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపించాలని కోరారు.మన పిల్లల భవిష్యత్తు కోసం, భావితరాల కోసం జరుగుతున్న ఈ సంగ్రామంలో అంబేద్కర్ వారసులు, మేధావులు యువత, రాజకీయ పార్టీలకు అతీతంగా, వివిధ సంఘాల నేతలు, అంబేద్కర్ యువజన సంఘాలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముచ్చపోతుల నర్సింహ, చలిచీమల యాదగిరి, ఈద రాములు,పెరుమాల్ల ప్రమోద్ కుమార్, పిట్టల శ్రావణ్,రెడ్డిమల్ల వెంకట్, దాసరి సాయి కుమార్, గాలి జీవన్,గోలి మహేందర్, నీరుడు రవివర్మ, బొల్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాదనబోయిన పరమేశ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కామల్ల మధు మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొని



మరణించారు.విషయం తెలుసుకున్న కల్వకుంట్ల గ్రామం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదనబోయిన పరమేశ్ యాదవ్ గురువారం కామల్ల మధు కుటుంబం సభ్యులను పరామర్శించి, ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం తమ వంతుగా 10,000/- రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంకట్ రెడ్డి, మేక నవీన్ రెడ్డి, మేక నాగి రెడ్డి,మేక కరుణాకర్ రెడ్డి , బండారు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### కనగల్ ప్రెస్ క్లబ్ కార్యాలయ నిర్మాణానికై

# మంత్రి కోమటిరెడ్డికి వినతి



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : సమాజ శ్రేయసే ప్రధాన లక్ష్యంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిపేందుకు వారధిగా పని చేసే జర్నలిస్టులకు కనగల్లు మండల కేంద్రంలోసొంత ప్రెస్ క్లబ్ కార్యాలయ నిర్మాణానికై కనగలు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకిరెడ్డి జగాల్ రెడ్డి గురువారం బిజెపి నాయకులతో కలిసి నల్గొండ పట్టణంలోని మినిస్టర్ క్యాంప్ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినీమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తమకు తెలుసునని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, మాదరి యాదగిరి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలో కోశాధికారి గుండాల యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

### శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

### దుడుకు లక్ష్మీనారాయణ



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : సమాజంలో ఆనాడు ఉన్నటువంటి అంటరానితనానికి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఉన్నటువంటి బ్రిటిష్ ప్రభుత్వంచే మహాత్మా బిరుదులు పొందినటువంటి గొప్ప నాయకుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పి 54 పాఠశాలలను స్థాపించి మహిళలకు చదువును చెప్పి మహిళల జీవితంలో వెలుగులు నింపిన నాయకుడని అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు యాదవ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ బెస్త సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకపోయిన రమణ ముదిరాజ్ జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ నామా ప్రసాద్ జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు యాదగిరి జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్ చిట్టి మల్ల దశరథ మునగాల శంకర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లబోయిన సతీష్ యాదవ్ విద్యార్థి సంఘం మోహన్ గుంటి గొర్ల లింగయ్య యాదవ్ సింగారం మల్లయ్య ముదిరాజ్ వల్ల కీర్తి శ్రీనివాస్ పున్న వీరేశం భీష్మాచారి పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితి చక్కదిద్దాక తులం బంగారం ఇస్తాం

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా నేడు చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, 93మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం తప్పకుండా ఇస్తామని దేవరకొండ ఎమ్మెల్యే .బాలు నాయక్ అన్నారు. గత ప్రభుత్వం పెద్దలు 7. 19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారు అని అన్నారు.వాటిని తీర్చుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామాని అన్నారు.ఈ క్రమంలో కొంత జాప్యం జరుగుతుంది. తప్ప ఇచ్చిన హామీపై వెనక్కి తగ్గేదే లేదు అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం సాగు చేసినా రైతులను బోనస్‌గా క్వింటాకు 500 రూపాయలు ఇస్తామన్న హామీలను అమలు చేస్తున్నాం అన్నారు. 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశాం. డిసెంబర్ నాటికి మరో 13 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్, హరి నాయక్, మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపీటీసీలు సదానందం, కాసారపు శ్రీనివాస్, ఎలినినేటి నర్సింహా, గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియజ్, తహసీల్దార్ రమాకాంత్ శర్మ పాల్గొన్నారు.

### ఫార్చ్యూన్ టయోటా షోరూం ఆధ్వర్యంలో

# గ్రామ మహోత్సవం

### సాగర్ హైవే పై మాల్‌లో భారీ ర్యాలీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఇబ్రహీంపట్నంలో ఉన్న ఫార్చ్యూన్ టయోటా షోరూమ్ మాల్‌లో నవంబర్ 26, 27 తేదీల్లో గ్రామ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టయోటా షోరూం జనరల్ మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ ఇందులో కొత్త కార్ డిస్‌ప్లే గ్లాంజా, టైసర్, రూమియన్, హైర్డర్, ఇన్నోవా మరియు ఎక్స్ఛేంజ్ మేళా, సర్వీస్ క్యాంపు ఉంటుంది అని అన్నారు. ఈ 2 రోజులలో స్పాట్ బుకింగ్స్‌లో కస్టమర్‌లు 1.20 లక్షల ప్రయోజనాలను పొందవచ్చు అని అన్నారు. టయోటా కార్ల ఎక్స్‌షోరూమ్ ధర 6.86 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కార్ల కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాస. మంజుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర స్వామి గుడి డైరెక్టర్ మద్దెల కృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కట్కూరి నారాయణ గౌడ్, ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల అధ్యక్షుడు, కే.లక్ష్మణ్, ప్రముఖ వ్యాపారస్తులు ఇడుకుల్ల రాము, ఎస్బిఐ మాల్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ బలరాం రెడ్డి, ఫార్చ్యూన్ టయోటా మేనేజింగ్ డైరెక్టర్. నీరవ్ ప్రమోద్ మోడీ , వైస్ ప్రెసిడెంట్ సేల్స్ కూసం రమణ, జనరల్ మేనేజర్ మధుసూదన్, మార్కెటింగ్ హెడ్ శైలేందర్, మార్కెటింగ్ సిబ్బంది, షోరూం సిబ్బంది తదితరులు ఉన్నారు. పార్టీల నాయకులను, గ్రామ పెద్దలను షోరూమ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



